520) బౌళి

ప॥ మొక్కెద మిదివో మూడు మూర్తులను । వొక్కరూపమై వొనరె జక్రము ॥

చ॥ చెండినరావణుశిరో మాలికల । దండలపూజలతఱచుగను ।
మెండుగ గంసుని మెదడు గందముగ । నిండ నలదుకొని నిండె జక్రము ॥

చ॥ చించి హిరణ్యకసిపుపెనురక్తపు । అంచనర్ఘ్యపాద్యమ్ములను ।
పంచజనఘనకపాలపుటెముకను । పంచవాద్యముల బరగుచక్రము ॥

చ॥ బలుమధుకైటభప్రాణవాయువుల । అలరిననైవేద్యంబులను ।
యెలమిని శ్రీవేంకటేశుహస్తముల । వెలసి నిలిచె నిదే విజయచక్రము ॥